# మరమనిషి- మరోమనిషి



రామవరపు జగన్మోహనరావు


మరమనిషి-రాబర్ట్ ఎక్కడో ఆయిలింగ్ అవసరమొచ్చినట్టు - పెళుసుబారిన చప్పుడు చేస్తూ వొంగి సిల్వర్ ట్రేలో నిఖార్సయిన నిషా పదార్థాన్ని - అదే హేగ్ నార్డ్స్ విస్కీని మోహనదేవికి అందించేడు. మార్ఫియస్ మత్తు విస్కీని మోహనదేవి అంతకంటె గమ్మత్తుగా తాగుతూ, ఓరగా దోరగా రాబర్ట్ వైపు చూస్తూంటే — రాబర్ట్ ఏమొచ్చి తన సన్నటి స్టీలు మొహమ్మీద ఆరని తెల్లటి పింగాణీ చిన్నవ్వు చిందిస్తూ సిల్వర్ ట్రే చేత బట్టుకుని నిల్చొన్నాడు.

"డియర్ రాబర్ట్, విస్కీ రంజుగా, మా మజాగా వుందోయ్!.... థాంక్యూ సో మచ్ ...గానీ గాడ్డామిట్! ఆ వెధవ నవ్వేంది చూసేవూ; అదే నీ పెదాలమీద ఎప్పుడూ ఆరిపోని ఆ తెల్లటి పింగాణీ చిన్నవ్వు ..అదంటే నాకు మహా తోత!"

"అయామ్ సో సారీ, మేడం! నేను మరోలా మారడానికి మరే మార్గమూ లేని మరమనిషిని గానీ— మామూలు మనిషిని కాదుగదా!" అని రాబర్ట్ నూతిలోంచి మాట్లాడుతున్నట్టు సవినయంగా విన్నవించుకున్నాడు.

మళ్ళీ యథాప్రకారం కార్నర్ సీట్లోకి పోయి ట్రేని పట్టుకుని స్తబ్ధుగా నిర్వేదంగా నిల్చున్నాడు రాబర్ట్. సిల్వర్ని సంపాయించి రాబర్ట్ సిల్వర్ ట్రేని తయారుచేసేడు. అలాగే మెత్తటి సుకనికూడ దీసుకుని కాక్ టెయిల్ గౌనునికూడా చేసేడు. ఈ అనంత విశాల విశ్వంలో దేవుడు సృష్టించిన రసాయన పదార్థాలతో జిహ్వా-జున్నూలాటి రుచి పదార్థాల విశ్వామిత్ర సృష్టి జేసి త్రిశంకు స్వర్గాన్నే మరపింప జేసేడు.

"మోహా డియర్, అప్పుడప్పుడూ నాకేమనిపిస్తుందో తెల్సా?! పెద్ద కంప్యూటర్ మేషన్లో మరమనిషితో జీవచ్ఛవంలా బతికేకన్నా — పశువుల కొట్టంలో మామూలు మనిషితో జాకీ కెనెడీలాగ గడిపితే ఎంత బావుణ్ణనిపిస్తుంది!" అన్చెప్పి మిస్ మోహన తన ఈడేరని స్వప్నరమా



లోని చెక్కిలల సారాంశాన్ని వెలిబుచ్చింది.

ఆ నలుగురు మిస్సమ్మలూ భూమికి బహుదూరంగా రోదసీనౌక డ్రాయింగ్ రూంలో తుళ్ళుతూ తేలుతూ కేరింతలు కొడుతూ అతి విలాసంగా కాలక్షేపం చేస్తున్నారు.

వాళ్ళ కప్పుకునే రగ్గులో మామూలు పది రగ్గుల దళసరీ, పది పెగ్గుల వేడి కూడా వున్నాయి; అధునాతనమైన ఫర్నిచరు అట్టహాసంగా వుంది; గోడ మీద పెయింటింగులు ఉత్ప్రేరకంగానూ-ఈసటిగ్గానూ వున్నాయి; పుస్తకాలూ-మ్యూజిక్ టేపుల్తోనూ నిండి వున్న రోజ్‌వుడ్ బీర్వాలన్నీ - బరాస కాఫ్రెప్పులో విప్సలా కన్నార్చి తగ రేత్రా చూస్తున్నాయి. ఇవన్నీ మర మనిషి - రోబట్ కృషిఫలితవే!

రోబట్ తయారీ అకంలో తన్ను చూస్కుంటూ — పొడవాటి వేళ్ళ మొనల్తో రెండు జెళ్ళ పాయలూ విప్పుకుంటూ మళ్ళీ అల్లుకుంటోన్న బీనా దేవి — "ఔనుగానీ, మన మెప్పుడేనా ఈ మానవరాహిత్య ప్రపంచాన్నుండి పలాయన మంత్రం పఠించగల మంటారా?!" అని ఉన్నట్టుండి హైడ్రోజన్ బాంబులాంటి ప్రశ్నొదిలింది.


అప్పుడే మొచ్చి మోనా దేవి గ్లూమీగా అతి గూమీగా — "అదేవో

బాబూ! నాకు తలా తోకా ఏమీ అందటం లేదు. ఈ వాతావరణం ఉచ్చు (ఎట్మాస్ఫియరిక్ ట్రాప్) అనే దుంది చూసేవూ—అదెలాటి రోదసీ నౌకనైనా తుక్కు తుక్కు చేసి పారేస్తుంది. మొన్ననేగా ఉక్కు ముక్కలాటి మన మరో రోదసీనౌకని నుగ్గు నుగ్గు నూచంనూచం చేసి పారేసింది. మళ్ళీ అదే మాగ్నటిక్ లేయర్ రేడియో మెసేజికూడా ఇనుపతెరలా అడ్డి సౌండ్-ప్రూఫ్ చేసి పారేస్తుంది. లేదు, లేదు — మన మో 'కాలనీ' కేయాస్‌లో ఇరుక్కున్నామేమోనని గొప్పగా భయపడి పోతున్నాను...." అన్చెప్పింది.

"కాలనీ" అయితే దానిమట్టు కది మళ్ళీ పునరావృతమౌతుంది. గానీ, నరపురుగన్న వాసన లేని మనది 'కాలనీ' అన్పించుకోదు!" అని ఏదో మచ్చిపోయిన విషయాన్ని జ్ఞాపకం చేస్తున్నట్టు పెద్ద ప్రొసిక్యూటర్లా కన్బొమ లెగరేస్తూ అంది ఎంకామె లెల్బి చదువుకున్న మిస్ సుమన.

ఆ నలుగురు మిస్సమ్మలూ ఈ విశాల విశ్వాని కంతటికీ సౌందర్య ప్రతినిధులూ కారు—చిదిమితే పాలు గారే లేబ్రాయములో వున్నవా రంత కంటె కాదు! ముప్పై వసంతాల్ని చూసినవాళ్ళూ, - అరవై హేమంతాల అనుభవాల్ని రుచి చూసినవాళ్ళున్నా గానీ మామూలు ఆడవాళ్ళు కారు!? అసలా మాటకొస్తే వయసులో చిన్నదీ—రూపులో బాపుబొమ్మదీ—రోదసీపయనానికే ఒప్పుకోదు! బ్యూటీ కంటెస్ట్‌కి బ్యూనస్సైరిస్సే పోవొచ్చు; బాయ్‌ఫ్రెండ్‌తో బుహారీ హోటెల్‌కే పోవొచ్చు: లేదా బొచ్చుకుక్కా-బ్యూక్కారుతో మెరీనా బీచికే పోవొచ్చు; మరింకెక్కడికేనా పోవొచ్చుగానీ రోదసీ ప్రయాణానికి మాత్రం పవిగట్టుకు పోదు. ఏ వాలెంతినా తెరెష్కోవా లాటి వాళ్ళే 'ముందుచూపు'తో పోవొచ్చు — ఏ 'పెర్మనెంట్ టిటోవ్'నో తమ స్పుత్నిక్ ప్రేమ పాశంతో (ఆ) కట్టుకోవడానికి! చెప్పొచ్చేదేమిటంటే వాళ్ళు నలుగురూ చెప్పుకోదగ్గ నడివయసులో - అనాస పనసలాటి ఎర్రని, తియ్యని ఆరోగ్యంతో పకడ్బందీగా వున్నారు. లేకపోతే, వాళ్ళు రోదసీ ప్రయాణం ఊసెత్తేవారు కాదేమో!

వాళ్ళు నలుగురూ ఏణ్ణర్థంనించీ- ఒక ఎస్త్రియరూ మకోఅర్నెల్లూ పసుపుముద్దలాటి చిన్నారి సూర్యుడిచుట్టూ ప్రదక్షిణ చేసే అతి చిన్నారి గ్రహంలోనూ వుంటున్నారు. వాళ్ళు నలుగురూ ఎప్పటికేది కోరితే దాన్ని మన రాబట్ అతి వైదుష్యంగా—మూల ధాతువుల్నించీ, వాయుజలాలనించీ విశ్వామిత్ర సృష్టి చేస్తూ వారి కోరిక తీరుస్తున్నాడు, గానీ ఇంతగా అపరసృష్టి చేసిన రాబట్ — వాళ్ళు నలుగురికీ తోడుగా ప్రయాణించిన పురుషపుంగవుల మృతశరీరాల్ని మాత్రం బాజు




పాలే చేసేడు. ఏ పరకాయ ప్రవేశ మంత్రమూ పారలేదు.

ఇంత విశ్వామిత్ర సృష్టి జేసిన రాబట్ కిప్పు డొచ్చిన చిక్కల్లా ఏవిటంటే — ఇప్పుడా 'ఆడ' నలుసులు నలుగురూ ఓ 'నర'పురుగుని సృష్టించమని కోరితే పెదవి విరచాల్సిన పరిస్థితొచ్చిపడింది. తను రొటీన్ పన్లు షెడ్యూల్ టయిమ్‌లో చేసి పారేగ్గలదు; సూర్యుడిచుట్టూ తిరిగే గ్రహాన్ని జేబులో బొమ్మలాగ తేగల్గుగానీ — మరో మానవమాత్రుణ్ణి సృష్టించటమంటే మాటల్తో పనా?! రాబట్‌కి ముఖాముఖీ అర్థింపుల్తో పన్లేదు. ఆ మిస్సమ్మలు నలుగురూ ఏవైనా మాటాడుకుంటున్నప్పుడు. — ఆ మాటల్ని 'టేప్' చేసుకుని ఆటోమేటిగ్గా కామధేనువులా వాళ్ళ కోర్కెల్ని నెరవేరుస్తుంటాడు.

అలాగే ఓసారి —

"మన 'కంపెనీ'కోసం మరమనిషి (రాబట్) కాకుండా మరో మనిషుంటే బావుణ్ణు!" అని వాళ్ళనుకోగా విని — మన రాబట్ ఒకసారి 'మనిషి'ని సృష్టించడానికి యమ ప్రయత్నం చేసేడుకూడా! ఆ ఆటోమేటిక్ మనిషి అచ్చు మనిషిలాగే పోలివున్నాడు గానీ ఒక్కటే లోపించింది. 'అతన్లో', 'జీవం' అన్నది ఏ కోశానా లేకుండా — త్రీ డైమెన్షనల్గా — చిత్రకారుడు గీసిన

అమూర్త కళా చిత్రంలా వున్నాడు.... వెంటనే ఓ శుభముహూర్తాన ఆ 'మనిషి'కి అంత్యక్రియలు కూడా జరిపేసేరు వాళ్ళు నలుగురూ! .

• • •

"అబ్బ, చెడ్డ ఉక్కపోతగా వుంది ....మూడొంతులు వానొస్తుందేమో!" ....అని కన్బొమల్నీ - నుదుటిని రుమాల్తో సుతారంగా తుడుచుకుంటూ అంది మోనాదేవి.

పిల్లిలాగ మెల్లిగా చప్పుడు చెయ్యకుండా తన కార్నర్ సీట్నించి కదిలి ద్వారంబైటికి దారితీసేడు రాబర్ట్! ...

రాబర్ట్ని గురించి బీనా వేళాకోళంగా నవ్వుతో — "ఆ ఎమూడైనా మూడామైనా ఇవాళ సాయంకాలం వాన తప్పదు! . వాన రాకుండా చెయ్యడానికన్చెప్పి మన రాబర్ట్ ఏంజేస్తాడో మనకి సరిగ్గా తెలీదనుకోండి మూడొంతులు సిల్వర్ అయొడైడ్ ప్రయోగిస్తాడేమో?- గానీ ఏదేమైనా సరే, వానమాత్రం గ్యాషూర్!!!" అన్చెప్పి ఉద్ఘాటించింది.

ఆ ఉద్ఘాటనకి అనుబంధంగా మిస్ మోహా —"అంతపాటి బాధపడేకన్నా ఈ గదిని ఎయిర్ కండిషన్చేసేయడం రాబర్ట్ చేతిలో పనికదా, ఏమంటావ్ మోనీ?!" అని అయాచిత సలహాని అందించింది.

"బొనాం. దట్స్ ఎ గుడ్డైడియా, ఇండీడ్!" అంది దీర్ఘాలోచనలోంచి తేరుకున్న సిస్టర్ నివేదితలా మోనాదేవి — "మన మింతకుముందే ఏనాడో రాబర్ట్చేత ఆ పని చేయించాల్సింది సుమీ!"

• • •


మోనాదేవి వాళ్ళుండే హౌసునింకా ఎయిర్ కండిషన్జేయకముందే మరో రోదసీనౌక క్రేష్ అయ్యింది. రగుల్తున్న రాక్షసి బొగ్గులా పొగలు విరజిమ్మే ఆ చోటికి పరిగెత్తేరు - ఆ నలుగురు మిస్సమ్మలూ-రాబర్ట్నూ.

అదో చిన్న స్కౌట్షిప్. దాంట్లో వుండే ఒకే ప్రాణికింకా నూకలు నిండిపోలేదు. ప్రాణాలు నిండుగానే ఉన్నాయి.

"అతను" నిస్పృహలో నిద్రపోతున్నా బతికేవున్నాడు. అయితే అతను మరమనిషి మాత్రం కాదు; నూటికి నూరుపాళ్ళు నిజమైన మనిషి!

అతన్ని వాళ్ళు నలుగురూ సున్నితంగా అతి సుతారంగా వాళ్ళ హౌసులోకి తీసికెళ్ళి పక్కమీద పడుకోబెట్టేరు. అప్పుడే బైటి ప్రపంచంలోకి ఊడిపడ్డ కోడిపిల్లచుట్టూ తొంగిచూసే కోడిపెట్టల్లా వాళ్ళు నలుగురూ అతని చుట్టూ వంగొని చూస్తున్నారు.

ఈలోగా "అతని"కి సరిపడే మందుల తయారీలో సతమతమౌతున్నాడు రాబర్ట్.




"అతను తప్పకుండా బతుకుతాడు. రెండు మూడు వారాల్లో బలాన్ని పుంజుకుని ప్రపంచాన్నంతా రింగు రంగామని చుట్టి తిరిగి రాగలడు!" అని చెప్పి ఆశాభావం వ్యక్తీకరించింది టీనాదేవి. టీనా స్పేస్ సర్జన్.

"నిజంగా "మనిషే"నా ఇతను?!" సుమన గొంతు ఉల్లిపొర కాగితంలా గరగర లాడింది భీతాహంతో — కంపనతో! — " మనందరి మొరల్నివిని రాబట్ —, ఇతన్నిక్కడికి తీసుకువచ్చుంటాడు!"

"ఇదిగో అమ్మాయిలూ, మరిప్పుడు నేను చెప్పేది కాస్త చెవులుపెట్టి వింటారా?! ఇప్పు "డిరం" —మనకి స్నేహ సౌజన్యాల్ని ప్రసాదించటమే కాకుండా— మరికొన్ని సమస్యలుకూడా తెచ్చిపెడతాడని గ్రహిస్తారనుకుంటాను." అని సైలెంట్ రివాల్వర్లా పేల్చింది మాటల్ని మోనా. ఆ కంఠస్వరంలో పక్కా వ్యాపార దీక్షతనే ముసుగుతో — ఆమె గొంతులో వణుకుని చాలా మట్టుకు దాచుకుంది. ఆ చిన్నారి గ్రహంలో అంతకు ముందు కనీ వినని "పోటీ" అనే వింత పదార్థం అక్కడ చోటు చేసుకుంది.

"అసలు నీ ఉద్దేశ్యం ఏమిటి కదా !!" నొసలు చిట్లించింది బీనా.

"మోనా భాష్యం కర్థం నాకు బాగా తెల్సు! నే చెప్పనా - మన్లో ఎవర తన్ని కొంగుముడి వేస్కుంటారా అనీ-" మోహన గొంతులో అనుకో కుండానే జెలసీ ప్రతిధ్వనించింది.

వాళ్ళందరికన్నా వయసులో చిన్న దైనా సుమన నోటిని సుతారంగా సున్నాలా చుట్టి భీతహరిణేక్షణలా బెదురు చూపులు చూడసాగింది.

బీనా దేనప్పుడే డెలిరియంలోంచి బైటపడ్డట్టు— "ఆల్రైట్, అయితే బొమ్మా బొరుసా వేసి చూద్దావా ? లేక పోతే అతని 'స్వయంవరణ ప్రకారం మనలో ఎవరో ఒకర్ని ఎంచుకో నిద్దామా !! హెడ్ ఎండ్ టెయిల్సా ! స్వయంవరమా !! "అన్చెప్పి మిగతా ముగ్గురి మిస్సమ్మల్ని డైలమాలో పడేసింది మోనా.

-" 'అతను' ఊపిరి తీసుకునేదాక నైనా మనం నోర్మూసుకుని ఊరుకో లేమా !!-"మీ ఛాటర్ బాక్సుకి కాస్సేపు గాడ్రెజ్ తాళం బిగించండన్నట్టు సలహా ఇచ్చింది చిన్నారి సుమన.

రాబర్ట్ అప్పుడే తయారు చేసిన థర్మామీటర్ని నిస్పృహగా పడివున్న 'అతని' నోట్లోకి దూర్చేడు. పేషంట్ పక్కనే నిశ్చలంగా నిల్చుని పేషంట్‌గా వీక్షించ సాగేడు రాబర్ట్.

"డిన్నర్ గాంగ్‌గాల్ సుమనా, నీ ఉచిత సలహాని పాటించలేక పోతు న్నందుకు....అయాం సారీ.... 'అతను, స్పృహలోకి రాకముందే మనం అమీ - తుమీ తేల్చుకుని ఆ విషయాన్ని ఖరారు చేసుకోవాలి ! ఎంచేతంటే - అందుగురించి ఇక ముందు వాగ్యుద్ధాలు జరగకూడదనీ.." అని ప్రేమ మాగ్నాకార్టా చదివింది మోనాదేవి !

"ఎంచక్కా నే చెప్పినట్టు బొమ్మా - బొర్సా వెయ్యండర్రా—" అంది బీనా,

ఏదో చెప్పబోతున్న సుమన పెదాలికి బాంద్ ఖీర్లో స్ట్రాలాగ అడ్డు పడింది- మోహన.

"బొమ్మా బొర్సా ఆటలాడుకో డానికి మనమింకా భూప్రపంచమ్మీద వున్నా మనుకున్నారేంటి ? మనం 'రోదసి'లో వున్నందుకు కొత్త పద్ధతులేన్నో ప్రయోగించాలి. మనందరికీ నచ్చే పరిష్కారమంటూ ఒకటేవుంది. అది....మనందరం ప్లస్ 'అతనూ'—" అని 'వివిధ భారతి'తో ఆడ అనౌన్సర్లా సుతారంగా పలికింది మోహన.

"అంటే ...?" చొప్పదంటు ప్రశ్న వేసింది బీనా.

"అంటే లేదూ - గింటే లేదూ.... పాలిగమీ, ఆఫ్‌కోర్స్ —! మనందరికీ కూడా అతను చెందాలి !"

ఆమాటలకి సుమన తాటాకు పెళ్ళి కూతురి బొమ్మలా రెపరెపలాడినా నిభాయించుకుని గంగిరెద్దులా తలూపింది.

"యా, దట్స్ వెల్ ఎండ్ గుడ్. గానీ, "సవతి" అనే ఎలిమెంట్ రానీయకూడదు. మొదట్నించి ఆ సంగతతను అర్థం చేస్కునేట్టు ప్రవర్తించాలి మనం!" అని ప్రతిపాదించింది మోనాదేవి.

పెదాల్ని సుతారంగా వొంకర్లు పోనిస్తూ "యస్. దట్స్ ఫెయిర్! టీనా అయిడియా చాలా బావుంది. నేను మోనాతో ఎగ్రీ ఔతాను. మన నలుగురిచేతా - మన మధ్యే - అతను సమాన ఫాయాగా విభజింపబడాలి. ఫేవర్ - గీవర్ నై జాంతా!!" అని ఛ్రువపర్చింది బీనాదేవి.

అలా అలా "అతని" గురించి వివరంగా చర్చించుకున్నాక - పోటీ అనే ఖుర్రమీద ప్రెషర్ కుక్కర్ని దించుకుని - వేడెక్కిన ఎయిర్ కండిషన్డ్ గదుల్లోంచి బైటపడ్డారు - "సప్పర్" కోసం వాళ్ళు నలుగురూ!

• • •

సప్పర్ తర్వాత మళ్ళీ ఛాంబర్లోకి వచ్చేరు నలుగురూ!.... రాబట్ 'అతని' బెడ్ పక్కనే నిల్చున్నాడు. రాబట్ నున్నని స్టీల్ మొహమ్మీద తెల్లని, ఆరని పింగాణీ చిర్నవ్వు మెరిసిపోతోంది. వాళ్ళ కష్టాలు, కోరికలు తీర్చుకోడానికన్నెప్పి ఆ మిస్సమ్మలు రాబట్కి ప్రత్యేకంగా ఆర్డర్ చెయ్యనక్కర్లేదు. ఆ కార్నర్ సీట్లో నిల్చునే సీక్రెట్ ఏజంట్లా వాళ్ళ మాటల్ని 'టేప్' చేసి అతి సైలంట్గా వాటిని నెరవేరుస్తుంటాడు.

ఆ మిస్సమ్మలు నలుగురికీ సమానా ఫాయాగా — 'అతన్ని' నాలుగు పావు ముక్కలుగా విభజించేడు రాబట్!

నిజానికది రాబట్ అనబడే మర - మనిషి — మరో మనిషికి చేసిన నికార్సయిన సర్జరీ పనికి నిండునిదర్శనం!

•

[ ప్రప్రథమ గగన విహారిణి లేటు యూరీ గగారిన్కీ —, తర్వాత ఆ మధ్య "మరమనిషి" అనే మంచి కథను వ్రాసిన శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావుకీ — కలిపి వొజ్జైటూగా సమర్పితమిది.

—రచయిత ]

•••